REGD. NO. A. 40 | విడి ప్రతి 0-3-0 | 30-5-58 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 30 : మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 22

## హైదరాబాద్ లేఖ

★ ★ ★ మా విలేకరి ★ ★ ★

పత్రికా విలేకరుల గోష్ఠిలో మంత్రులం లేక నాయకులు మాట్లాడినప్పుడు, అందులో చాలాభాగం పత్రికల్లో వెలువడుతూ ఉంటుంది. కాని గోష్ఠులకు పూర్తివిలువ కట్టాలంటే, వీరు ఇచ్చిన సమాధానాలకేకాక, ఇవ్వని జవాబులనుకూడా గమనించవలసి వుంటుంది.

ప్రశ్న వేసే అవకాశం విలేకరికి ఉంటే, సమాధానం ఇవ్వ నిరాకరించే అధికారం కూడా గోష్ఠిలో పాల్గొంటున్న వ్యక్తికి ఉంటుంది. విలేకర్లు, ఇలాంటి సందర్భంలో చేయగలిగిందల్లా ఏమిటంటే, ఫలానీ "ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్పలేదు" లేక "ఆ ప్రశ్నను మార్చేటందుకు యత్నించారు" అని వ్రాయనూవచ్చును.

ఆంధ్రప్రదేశ ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించిన తరువాత నీలం సంజీవరెడ్డిగారు రాజధానిలోని విలేకరులతో ఒక ఒప్పందానికి వచ్చారు. దీనిప్రకారం ప్రతి గురువారం ఉదయం 11 గంటలకు ఆయన విలేకరులను కలుసుకుంటారు.

ఢిల్లీలో ప్రధానమంత్రి నెహ్రూగారు ప్రతినెల ఒకటవ తేదీన పత్రికాగోష్ఠిలో పాల్గొంటారు. అయితే ఆయన ఆ తేదీన ఢిల్లీలో వుండకపోతే అది రద్దైపోయింది. దీనితో యీ సమావేశాలు జరగవు. దేశాన్ని, ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఆయన అభిప్రాయాలను, వ్యాఖ్యలను తెలుసుకొనే అవకాశం లభించదు.

మనరాష్ట్రానికి మన ముఖ్యమంత్రి ప్రతివారంచేసే గోష్ఠికూడా ఇలాగే ముఖ్యమైనది. కాని ఇక్కడకూడా ఇదేచిక్కు. ఆయన తరచు పర్యటనల్లో ఉంటారు. మన రాష్ట్రం బహువిశాలమైనది. ఒకసారి పయనమైతే తిరిగి వచ్చేటప్పటికి మూడునాలుగు రోజులైన పడుతుంది. అందుకని ముఖ్యమంత్రి నగరంలో వున్న గురువారం రోజున యీ

—తరువాత 7-వ పేజీలో



'షా' మైకామైన్ అధిపతి శ్రీ గోగినేని వెంకటేశ్వరరావు, శ్రీ మాగుంట బాలకృష్ణారెడ్డి గారలు వ్యాపార నిమిత్తం విదేశ యాత్రకు బయలుదేరినప్పుడు 21 తేది సాయంకాలం మద్రాసు విమానాశ్రయంలో ఘనమైన వీడ్కోలివ్వబడింది. మిత్రులు, బంధువులు, అభిమానులు వీరిని దాదాపు 200 పూల మాలలతో ముంచినారు. వీరు ఇంగ్లండు, యూరప్ దేశాలు, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ దేశాలలో పర్యటించగలరు.

### నెల్లూరు-గుంటూరు-కృష్ణ స్థానిక సంస్థల స్థానం

## ఓటర్లకు కాంగ్రెస్ అభ్యర్థి పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారి విజ్ఞప్తి

శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారు యీ దిగువ విజ్ఞప్తి గావిస్తున్నారు—

కృష్ణ, గుంటూరు, నెల్లూరుజిల్లాల స్థానిక సంస్థలకు, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిలు (ఎగువసభ) లో ప్రత్యేకించబడిన ఆరు స్థానాలలో ఒకదానికి కాంగ్రెసు అభ్యర్థిగా నేను పోటీచేయుచున్నాను.

మన దేశములోను, మన రాష్ట్రములోను, రాజకీయ, ఆర్థిక, సాంఘిక సమస్యలెన్నియో ఉత్పన్నమగుచున్నవి. భూసంస్కరణలు, భాషావివాదము, ఆహార సమస్య, నిరుద్యోగము, పరిశ్రమల అభివృద్ధి, ప్లానింగు సమస్యలు, పౌరహక్కులు, సమానావకాశాలు— ఇట్లా నిత్యజీవితంలో ప్రతివిషయం ఒక సమస్యగావుంది. ఇక స్థానిక సంస్థలకు సంబంధించి అనునిత్యం అనేక సమస్యలు ఉత్పన్నములగుచున్నవి. ఇవన్నియు అనుభవ పూర్వకంగా, నిష్ఠతో పరిష్కారము కావలసివున్నవి.

జాతీయవాదిగా, కాంగ్రెసు సేవకుడుగా, పారిశ్రామికవేత్తగా నాకున్న అనుభవమును జోడించి యీ సమస్యల పరిష్కారములో కౌన్సిలు సభ్యునిగా ప్రభుత్వమునకు తగు సూచనలు, సలహాలిస్తూ, వ్యక్తిగత ప్రయోజనాలకతీతంగా, నిస్వార్థంగా, నిశ్చయంగా, నిష్పక్షపాతంగా ప్రజాసేవ చేయగలనని మీకు సవినయంగా మనవి చేయుచున్నాను.

విద్యార్థిదశనుండి నేను జాతీయవాదిని, కాంగ్రెసు సేవకుడను. 1941 సంవత్సరము వ్యక్తి సత్యాగ్రహ సందర్భమున, గాంధీమహాత్ముని పిలుపునందుకొని, సత్యాగ్రహ మొనరించి, ఆరునెలలు కారాగారశిక్ష ననుభవించితిని. ప్రజాహిత కార్యములలో, ఉడుతాభక్తిగా, నా సహాయ సానుభూతులందజేయుచున్నాను.

22-6-58 తేదీన జరుగనున్న ఈ ఎన్నికలో నాకు తమ మొదటి ఓటును యిచ్చి, తమ మిత్రులయొక్క మొదటి ఓట్లను యిప్పించి నన్ను గెలిపించి ప్రజాసేవ చేయుటకు అవకాశము కల్పించుమని ప్రార్థించుచున్నాను.

ప్రింటెడ్ చీరెల సొగసే వేరు!



★

జస్వంత్ ప్రింట్
ఫుల్ వాయిల్

* * *

జె.పి.ప్రింట్
గోల్డన్ బ్రూచ్

* * *

గోకుల్ ప్రింట్
సిల్వర్ క్వీన్

★

రాయవరపు
శంకరయ్యా & సన్సు
EXPERTS IN SILKS
ట్రంకురోడ్డు - నెల్లూరు
TELEPHONE : 138
RATES ARE FIXED PLEASE

# నెల్లూరు పట్టణ్చూళ్లు

విమర్శకుడు

## వి. ఆర్. కాలేజి ఇంటరు ఫలితాలు

ఈ సంవత్సరం ఇంటర్ మీడియట్ పరీక్షకు వి. ఆర్. కాలేజీనుండి మొత్తం 707 మంది కూర్చోగా 150మంది ఉత్తీర్ణులయ్యారు. అంటే నూటికి 21మంది పరీక్ష ప్యాసయ్యారు.

ఇందులో లెక్కలలో 33; ఫై. పి. సి లో 10; లాజిక్ ఇండియన్ హిస్టరి సివిక్సులో 2; ఇండియన్ హిస్టరి ఆడ్మినిస్ట్రేషన్, అడ్వాన్సుడు తెలుగులో 2 - మొత్తం 47 మంది మొదటి తరగతిలో ఉత్తీర్ణులయ్యారు.

| సబ్జక్టు | పరీక్షకు కూర్చున్నవారు | ఉత్తీర్ణులైనవారు | నూటికి రామాసాం |
|---|---|---|---|
| ఇంగ్లీషు | 686 | 283 | 41 |
| తెలుగు | 654 | 466 | 71 |
| సంస్కృతం | 9 | 8 | 89 |
| హిందీ | 22 | 12 | 55 |
| ఉరుదు | 15 | 6 | 40 |
| యం.పి.సి. | 212 | 91 | 43 |
| ఫై. పి. సి. | 170 | 49 | 29 |
| హిస్టరి, లాజిక్ | 15 | 2 | 13 |
| ఇండియన్ హిస్టరి,అడ్మినిస్ట్రేషన్, లాజిక్, | 166 | 41 | 26 |
| ఇండియన్ హిస్టరి, సివిక్సు, అడ్వాన్సుడుతెలుగు. | 95 | 22 | 23 |

## ముత్తుకూరు డిప్టీతాసిల్దారు అనుచిత చర్య

## ఉపాధ్యాయ ఓటర్లకు

### శ్రీ వేగూరు వెంకటప్పయ్యగారి విజ్ఞప్తి

మహాశయులారా!

వేగూరు వెంకటప్పయ్య.

## శ్రీమతి పురిణి సుబ్బమ్మ మరణం

## హత్యాప్రయత్నం

—కొరసు 10 పేజీలో

# సీతారాంమైన్ నిరాహారదీక్ష.

## కమ్యూనిస్టులు రాజీసంప్రతింపులు భగ్నపరచి కార్మికులను రెచ్చగొట్టి ఉద్రిక్తత కలిగిస్తున్నారు

## కలిచేడు గనులన్నిటిలో సమ్మె

శ్రీ

**రహణావిలాస్ హోటల్‌వారు**

**చతుర్థ వార్షికోత్సవ సందర్భమున**

తమ భోక్తలకు - అభిమానులకు

కృతజ్ఞతాభి వందనము లర్పించుచున్నారు

నెల్లూరు ★ 27—6—68

# కౌన్సిలు ఎన్నికలు

ఎలక్షన్ పరిశీలకుడు

### వెంకటకృష్ణారెడ్డికి గోపాలరెడ్డి సలహా?

### స్వతంత్రులు

### ఉపాధ్యాయుల స్థానం

### శాసనసభనుండి

### పట్టభద్రుల స్థానం

## హైదరాబాదు లేఖ

(మొదటి పేజీ తరువాయి)

(27.6.68)

## హెచ్చరిక

నీటినష్టము వుండదు

—మునిసిపల్ ఇంజనీయరు.


## చీనీఫలసాయం విక్రయం

★

2500 ... 15-6-1969 ...



దిన దిన ప్రవర్థమానమగుచున్న



హొటెల్ గోకుల బృందావనం

బృందావనం • నెల్లూరు


## వార్తలు - వ్యాఖ్యలు

(4వ పేజీనుండి)

సింహళీయులు మధ్య జాతి విద్వేషం పెరగడం సింహళ స్వేచ్ఛావాదులు దౌర్జన్యాలు చెలరేగి, సైనికులు కాల్పులు సాగించగా, [illegible] జరిగింది. పార్లమెంటరీ సంఘా లేర్పరచి, అధికార వికేంద్రీకరణం అమలు పరుస్తామనీ, తమిళ భాషను సింహళ జాతీయ భాషలలో ఒకదానిగా గుర్తిస్తామని ఫెడరల్ పార్టీతో సింహళ ప్రధాని 1957 జూలైలో చేసుకున్న ఒప్పందాన్ని నేటికీ అమలు చేయనందువల్ల తమిళులు ఆందోళనచేయ సాగారు. సింహళీయుల మోటారు కారులపై సింహళ పేరులను తమిళులు చెరగొట్టడం, తమిళుల కార్ల పేటలను సింహళీయులు తొలగించడంతో సింహళంలో సంఘర్షణలు ప్రారంభమై, ఫెడరల్ పార్టీ మహాసభ జరుగనున్న 'వవునియా'కు ప్రతినిధులను తీసుకొని వస్తున్న రైలుబండిని పడగొట్టడం, తమిళులను [illegible] సింహళీయులు దౌర్జన్యాలు సాగించడంవరకు పరిస్థితులు విషమించినవి. ఈ పరిస్థితులలో తమిళుల శాసనోల్లంఘనానికి ఫెడరల్ పార్టీ పూనుకోవలసి వచ్చింది. [illegible] రణం చల్లబడుతున్నందుకు సంతోషించవలసి వుంది. "విశాల తమిళనాడు" ఉద్యమం మనం హర్షించక పోయినప్పటికీ, పాకిస్తాన్‌లో హిందువులకు పట్టిన దుర్గతి, సింహళంలో తమిళులకు పట్టకుండా చూడవలసిన బాధ్యత యిండియా ప్రభుత్వంపై ఎంతో వుంది.

అన్నిరకాల
అచ్చుపనులకు
జమీన్‌రైతు
నెల్లూరు
ఫోన్ : 54


# మెట్రిక్ పద్ధతి
## తూనికలు, కొలతలు అమలు




ఈనాడు దేశమంతటికీ వర్తించే ఒకే విధమైన తూకాలు, కొలతల పద్ధతి మనకు లేదు. వివిధ ప్రాంతాలలో సుమారుగా 143 వివిధ పద్ధతులు అమలులో వున్నాయి. ఇన్ని పద్ధతులు వుండటం వలన, తూకాలలో ఎన్నో తకరారులు జరుగుతున్నాయి. ఇలాగు కాక, మెట్రిక్ తూనికలు, కొలతల పద్ధతి దేశమంతటిలోనూ అమలులోనికి వస్తే, దశాంశ పద్ధతి మూలకం దృష్ట్యా, మనకు లెక్కలు కట్టడం ఎంతో తేలిక అవుతుంది, అన్ని విధాలా సౌకర్యంగా వుంటుంది. తూనికలు, కొలతల ప్రమాణీకరణ చట్టం (1956) ప్రకారం మెట్రిక్ పద్ధతిలో మూల ప్రమాణాలు నిర్ణయింపబడ్డాయి. ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది, అసౌకర్యమూ లేకుండా ఈ పద్ధతి క్రమంగా అమలుపరుస్తారు.

ఈ పద్ధతి ప్రవేశపెట్టబడిన ప్రాంతాలలోనూ, వ్యాపారాలలోనూ ఆ తరువాతకూడా పాత పద్ధతి తూనికలు, కొలతలు మరి మూడేళ్లపాటు వాడుకోనిస్తారు.

**1958 అక్టోబరునుండి**
**మెట్రిక్ పద్ధతి**
**తూనికలు కొలతలు**
**ప్రవేశపెడతారు**

**మెట్రిక్ తూనికలు తెలుసుకోండి**



తూకంలో మూల ప్రమాణం
కిలోగ్రాం = (3⅓ సేర్లు—1 సేరు = 24 తులాలు)
సేరు 2 పావు 3 [illegible]

చిన్న ప్రమాణాలు

| | | |
|---|---|---|
| 10 మిల్లీగ్రాములు | = | 1 సెంటీగ్రాము |
| 10 సెంటీగ్రాములు | = | 1 డెసిగ్రాము |
| 10 డెసిగ్రాములు | = | 1 గ్రాము |
| 10 గ్రాములు | = | 1 డెకాగ్రాము |
| 10 డెకాగ్రాములు | = | 1 హెక్టోగ్రాము |
| 10 హెక్టోగ్రాములు | = | 1 కిలోగ్రాము |

పెద్ద ప్రమాణాలు

| | | |
|---|---|---|
| 100 కిలోగ్రాములు | = | 1 క్వింటాలు |
| 10 క్వింటాల్స్ లేక 1000 కిలోగ్రాములు | = | 1 మెట్రిక్ టన్ను |

DA 57/240

భారత ప్రభుత్వం వారిచే జారీ చేయబడినది


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St. Nellore.